


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

# ఘనంగా శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం





భానుపురి/సూర్యాపేట టౌన్

మాస శివరాత్రిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో గురువారం శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి, గంగాదేవి శివుడు , చండీశ్వరుడు ఉత్సవ విగ్రహాలకు నూతన వస్త్రములు అలంకరించి ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన మండపంపై శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు. అంతకుముందు మూలవిరాట్ శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని ఆసాంతం తిలకించారు. ఈ సంద ర్భంగా దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ మాట్లాడుతూ 2026 ఆంగ్ల సంవత్సరము నుండి ప్రతినెలా మాస శివరాత్రి రోజున ఉదయం 10 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. పెళ్ళికాని యువతీ యువకులు ఈ కళ్యాణంలో పాల్గొన్నట్లయితే శీఘ్రముగా కళ్యాణ ము జరిగి ఒక ఇంటి వారు అవుతారని తెలిపారు. కళ్యాణ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు సోమా శ్రీశైలం సహాయ కార్యదర్శి దేవరశెట్టి సోమయ్య, కమిటీ సభ్యులు కక్కిరేణీ పద్మ, తెడ్ల పల్లవి, మోదుగు లక్ష్మారెడ్డి, కనకరత్నం, మహంకాళి కవిత, కంచర్ల లీల, మంత్రాల పద్మ, ఓరుగంటి జగదీశ్వరి, సహాయ అర్చకులు అశోక్ మిశ్రా దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాదును విజయవంతం చేయండి

**-ఈ నెల 13న హైదరాబాద్ ఉప్పల్ బాగాయత్ లో జరుగు శంకుస్థాపన కు తరలి రండి**

భానుపురి/సూర్యాపేట టౌన్



ఈనెల 13వ తేదీన హైదరాబాదులో ఉప్పల్ బాగాయత్ లో జరుగుతున్న ఆర్యవైశ్య భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటున్న సందర్భంగా ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పట్టణ ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో హైదరాబాదు కు తరలి రావాలని , సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగిన ఆర్యవైశ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య భవనాల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని అన్నారు. ఆదివారం రోజు ఉదయం 6 గంటలకు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్దకు చేరుకోవాలని , అక్కడ నుంచి సుమారు 30 కార్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కాబట్టి ఆర్యవైశ్యులు ఆదివారం ఉదయం 6 గంటల వరకు స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్దకు చేరుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు రాజా, జిల్లా కోశాధికారి చల్లాలక్ష్మీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి బికుమల్ల కృష్ణ, కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్, నాయకులు బొమ్మిడి లక్ష్మినారాయణ, తప్ప గాంధీ, వెంపటి సురేష్, రాచకొండ శ్రీనివాస్, దేవరశెట్టి సత్యనారాయణ, బ్రహ్మాండపల్లి మురళి, మంచాల రంగయ్య, కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్, మిట్టపల్లి రమేష్ , మిట్టపల్లి శ్రీదేవి, తోట కమల , తెల్లాకుల శ్రీదేవి, సోమ వెంకన్న, సుమన్ వెంకన్న, సోమ ప్రవీణ్ ,తల్లాడ మోహన్, కక్కిరేణి ప్రసాద్ ,గుడిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘాలపై రాజకీయ ముద్ర వేయడం సరికాదు

భానుపురి/కోదాడ



కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికలు పార్టీలకు అతీతంగా, పూర్తిగా సంఘం నిబంధనల ప్రకారం జరిగిన ఎన్నికలనీ సూర్యాపేట జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు తెలిపారు.ఆర్యవైశ్య సంఘాలకు రాజకీయ పార్టీలతో ఏనాడు ఎలాంటి సంబంధం లేదు. సంఘ వ్యవహారాలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించడం మా ఆర్యవైశ్య సమాజం యొక్క సంప్రదాయం అన్నారు.అయితే కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆర్యవైశ్య సంఘాల ఎన్నికలను రాజకీయ కోణంలో వ్యాఖ్యానించడాన్ని ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షునిగా నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్నారు.రాజకీయాల్లో మీకు ఉన్న అనుభవాన్ని రాజకీయాలకే పరిమితం చేసుకోండి. మీ విషపూరిత రాజకీయాలను మా ఆర్యవైశ్య సంఘాలపై రుద్దే ప్రయత్నం చేయవద్దు. ఇకపై ఆర్యవైశ్య సంఘాల వ్యవహారాల్లో రాజకీయ జోక్యానికి తావులేదని అన్నారు. సంఘాల గౌరవం, ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి అని అన్నారు.అదేవిధంగా, ఏ పట్టణ అధ్యక్షుడైనా తాను రాజకీయ పార్టీ తరఫున ఎన్నికయ్యానని ప్రకటించిన పక్షంలో, ఆ ఎన్నికను సంఘ నిబంధనల ప్రకారం చెల్లుబాటు కానిదిగా పరిగణించి, ఆటోమేటిక్‌గా రద్దు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆర్యవైశ్యులు స్వచ్ఛమైన ఆలోచనలు, కష్టపడి పనిచేసే స్వభావం, వ్యాపారాన్ని నమ్ముకుని జీవనం సాగించే గొప్ప మనుషులు. సమాజ అభివృద్ధి, సేవా కార్యక్రమాలు, ఐక్యత కోసం వారు నిరంతరం కృషి చేస్తున్నారు అని తెలిపారు.అలాంటి సమాజాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం రోడ్డున పడేసే విధంగా ఎవరైనా చౌకబారు రాజకీయాలకు పాల్పడితే, ఆర్యవైశ్య సమాజం తగిన సమయంలో తగిన విధంగా బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు.ఆర్యవైశ్య సంఘాలు రాజకీయాలకు అతీతంగా, సమాజ సంక్షేమం ఐక్యతే లక్ష్యంగా ముందుకు సాగుతాయి అని, సంఘాల స్వతంత్రతను, గౌరవాన్ని కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదు అన్నారు.

## బుల్లెట్ ట్రైన్ కోసం భానుపురి ప్రభాత ర్యాలీ





భానుపురి/సూర్యాపేట టౌన్

శంషాబాద్ నుండి చెన్నై వెళ్లే బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లే ప్రతిపాదనలు ఇచ్చేవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తి లేదంటూ సూర్యాపేట పట్టణ వర్తక,వ్యాపార, వాణిజ్య,విద్యా వైద్య, వృత్తి సంఘాల ప్రతినిధులు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమం తర్వాత ఆ తరహాలో సంఘాలన్నీ ఒకతాటమీదికొచ్చి సూర్యాపేట పట్టణంలో ప్రభాత బేరీ మోగించాయి. గురువారం ఉదయం పట్టణంలోని సద్దలచెరువు బతుకమ్మ ఘాట్ దీక్షా శిబిరం నుండి శంకర్ విలాస్ ,ఎంజీ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు వ్యాపారులు వాణిజ్య సంఘాలు విద్యా వైద్య సంఘాలు బుల్లెట్ ట్రైన్ సాధన లక్ష్యంగా భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు 500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. శంషాబాద్ నుండి చెన్నైకి వెళ్లే బుల్లెట్ ట్రైన్ జాతీయ రహదారి 65 మీదుగా సూర్యాపేట కోదాడ నందిగామ నుండి అమరావతి చెన్నై వెళ్లే విధంగా ప్రభుత్వం మొదటగా ఇచ్చిన అలైన్మెంట్ ప్రకారం ప్రతిపాదన లు ఖరారు చేసి సూర్యాపేట ప్రజల దశాబ్దాల రైలు కలలను నిజం చేయాలని కోరారు . 52 రోజులుగా సూర్యాపేటలో జరుగుతున్న బుల్లెట్ ట్రైన్ సాధన పోరాట కమిటీకి అన్ని వర్గాల ప్రజలు వ్యాపారులు సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని వ్యాపార వర్గాలు హెచ్చరించాయి. దశ లవారీగా ఉద్యమాలను ముందుకు సాగిస్తూ బుల్లెట్ ట్రైన్ సాధన కోసం మరెన్నో ఉద్యమాలు కొనసాగి స్తామన్నారు. అవసరమైతే పట్టణ బంద్ కు కూడా వెనకాడ బోమని ప్రకటించారు. అన్ని వర్గాలు సంపూర్ణ సహకారం అందించి సూర్యాపేట పట్టణ బుల్లెట్ ట్రైన్ ఉద్యమం దేశ రాజధాని చేరుకునేలా ముందుకెళ్తామని హెచ్చరించారు. కొత్త బస్టాండు ఫ్లైఓవర్ దగ్గర ర్యాలీలో పాల్గొన్నవారు మానవహారం నిర్వహించారు.ఈ ప్రభాత బేరి ర్యాలీ కార్యక్రమంలో పట్టణ వర్తక వాణిజ్య వ్యాపార సంఘాలతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలు వైద్యులు, వృత్తి సంఘాల నాయకులు బుల్లెట్ రైలు సాధన ఉద్యమ నేతలు పాల్గొన్నారు.

## తాళ్లగడ్డలో వల్లభ డెయిరీ పార్లర్ నూతన ఫ్రాంచైజీ ప్రారంభం

భానుపురి /సూర్యాపేట టౌన్




వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలు పొందాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఎండీ అంజద్ అలీ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో నిర్వాహకులు ఎండీ రఫీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వల్లభ డెయిరీ పార్లర్ నూతన ఫ్రాంచైజీని ప్రారంభి ంచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వినియో గదారుల నమ్మకాన్ని పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు.యువత స్వశక్తితో ఎదిగి ఆదర్శంగా నిలవాలని అన్నారు.నమ్మకమైన సేవలను అందించి వ్యాపారంలో మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. వేగంగా విస్తరిస్తున్న డెయిరీ బ్రాండ్‌లలో ఒకటైన వల్లభ డెయిరీ వారి ఉత్పత్తులను ప్రజలు ఆదరించి, వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్ర ˊమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బైరు వెంకన్న గౌడ్, రియాజుద్దీన్, ముంతాజ్ ఖాన్, కంపెనీ సిబ్బంది సలీమ్, నజీర్, కిరణ్,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తాం

భానుపురి/సూర్యాపేట టౌన్



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మిస్తామని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ అన్నారు. కామ్రేడ్ చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ లెనిన్ నగర్ లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ నాటి నైజాం పాలనలో గ్రామీణ ప్రాంతాలలో బడుగు బలహీన వర్గాలపైన పటేల్ పట్వారి దేశముఖ్ ల ఆగడాలు నిరంతరాయంగా కొనసాగేవని, వాటిని ధైర్యంగా ఎదుర్కొనుట కోసం ఆంధ్ర మహాసభ అవతరించిందని, దాని నేతృత్వంలో పోరాటాలు ఉధృతమైనయని ఆయన అన్నారు. విసునూరు దేశముకు ఆగడాలకు అంతులేకుండా పోయిన సందర్భంలో ఆంధ్ర మహాసభ నాయకత్వంలో తన భూమిలో వేసిన పంట తనకే దక్కాలంటూ కొట్లాడి పంటను తన వశం చేసుకుందని అన్నారు. తన దొరతనాన్ని అడ్డుకుందని,అహం దెబ్బతిన్న విసునూరు దేశ్ముక్ రామచంద్రారెడ్డి అనేక రకాలుగా హింసలకు గురి చేశాడని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ఆంధ్ర మహాసభ అండదండలతో నిరంతరం పోరాటాలు కొనసాగించిన వీరనారి ఐలమ్మ అని ఆయన కొనియాడినారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం



భానుపురి /సూర్యాపేట

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఎం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారుఅనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. ఐలమ్మ 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుండగా, ఆమె సాగు చేసిన భూమితో పాటు పండించిన పంటను విస్నూరు రామచంద్రారెడ్డి దొర బలవంతంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నించాడన్నారు. దీనికి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ అండతో ఐలమ్మ ధైర్యంగా ఎదిరించి తన పంటను కాపాడుకున్నారని తెలిపారు.ఆ పోరాట సమయంలో కమ్యూనిస్టు నాయకుడు భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి ఐలమ్మకు అండగా నిలిచి, ఆమె పోరాటానికి మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. భూస్వాములు, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా పేదలు, రైతులు, కూలీలు ఐక్యంగా ఉద్యమించేందుకు ఐలమ్మ పోరాటం గొప్ప స్ఫూర్తినిచ్చిందన్నారు.

## ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ ప్లాటినం రికార్డ్ - 2026లో చోటు దక్కించుకున్న సూర్యాపేట దిగ్గజాలు





భానుపురి/హైదరాబాద్

ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ - తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ ప్లాటినం రికార్డ్స్ వారి సౌజన్యంతో హిమాయత్ నగర్ సరిగా మ్యూజికల్ స్టూడియో లో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ ప్లాటినం రికార్డ్స్ - 2026 అవార్డుల ప్రదానోత్సవం, లింకశ్రీ విరచిత మన అమ్మ జ్ఞాపకాలు కావ్య సమీక్షతో పాటు మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వేడుకలను సంగీత విభావరి ఏర్పాటు చేసి, ఘనంగా నిర్వహించడం జరిగింది. డా. ఆలూరి విల్సన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రముఖ రచయిత, మూవీ ఆర్టిస్ట్, శోభన్ బాబు కామెంటేటర్ డా. రామకృష్ణ చంద్రమౌళి ముఖ్య అతిథులుగా పాల్గొని, మన అమ్మ జ్ఞాపకాలు కావ్యాన్ని ఆవిష్క రించి, ఇదొక అద్భుతమైన కావ్యమని, ప్రతి వ్యక్తి తన తల్లిని బాగా చూసుకోవలసిన బాధ్యతను గుర్తుజేసే విధంగా ఉన్నదని, వీరికి తెలుగు సాహిత్య సుగంధి బిరుదును అందజేయడమొక సముచిత కార్యక్ర మమని అన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన మూవీ ఆర్టిస్ట్, మా అసోసియేషన్ ఈసీ మెంబర్ డా. సీ.ఆర్. మాణిక్ మన అమ్మ జ్ఞాపకాలు కావ్యం గురించి మాట్లాడుతూ - కవి ఎన్ని పుస్తకాలు రాశాడన్నది గాదు, పుస్తకంలో ఏమున్నదనేదే ప్రధానమని, ఇలా ంటి సామాజి కోపయోగకర కావ్యాలు ఇదే విధమైన సరళ భాషలో లయబద్ధ నడకతో వెలవడాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా మన సూర్యాపేటకు చెందిన ప్రముఖ సాహితీవేత్త లింకశ్రీ ని తెలుగు సాహిత్య సుగంధి గా ప్రముఖ రంగస్థల కళాకారులు బాసంపెల్లి యాదగిరి ని ఉత్తమ రంగస్థల నట పురస్కారం - 2026లి తో ఘనంగా సన్మానించి, గౌరవించడం విశేషం. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా విశ్వసాహితీ వేదిక - తెలంగాణ మహిళా అధ్యక్షురాలు డా.పీ.వీ.పీ. అంజనీ కుమారి సీనియర్ సూపరింటెండెంట్, సిటీ సివిల్ కోర్టు హైదరాబాద్; గాన సుధామణి, నిత్యగాన తపస్వి 6 వరల్డ్ రికార్డ్ హోల్డర్ డా. త్రినాథరావు సినీ నిర్మాత, విజయ చిత్ర (ఈ- పేపర్) సంపాదకులు డా. జి. విజయ్ కుమార్; ప్రసన్న ఆరూహి ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ - తెలంగాణ కార్యదర్శి డా. సిహెచ్ ప్రసన్న; ఫౌండర్ అండ్ సీఈఓ ఎస్వీయస్జే ఇన్ఫ్రా డెవలపర్స్ నాగమళ్ళ వెంకటేశ్ గుప్త ప్రముఖ డబ్బిం గ్ ఆర్టిస్టులు రేడియో జాకి అర్పితారెడ్డి, డా. హాసిని, పీ.అనూరాధ, వై.బీ.వెంకటేశ్వర రావు, టాగూర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చండి, సుదర్శన హోమం







భానుపురి/వనపర్తి

చండీ హోమము సుదర్శన లక్ష్మీనారాయణ యాగము లో పాల్గొన్న శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి దంపతులు జిల్లా అధ్యక్షురాలు కొండూరు దివ్యశ్రీ నవీన్. సరిత కుమార్, నాగబంది రాణి ,వెంకటరమణ, విజయలక్ష్మి గోవర్ధన్, కళ్యాణి, పాండు దంపతులు హోమంలో కూర్చోవడం జరిగినది. దాదాపు 110 జంటలు పాల్గొని కార్యక్రమంలో దిగ్విజయంగా చేశారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు పొందారు.

## బుల్లెట్ ట్రైన్ వస్తే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయి

భానుపురి/సూర్యాపేట టౌన్

బుల్లెట్ ట్రైన్ రిలే నిరాహార దీక్షలో బుధవారం 28వ రోజు తెలంగాణ రైతాంగ సమితి నాయకులు నల్లెడ రాంరెడ్డి, అబ్దుల్ కరీం, వెంకన్న యాదవ్, నరేశ్, సురేందర్ మాధవరెడ్డి యార్కచర్ల శోభ, సుధాకర్, క్రాంతి కుమార్, మహేష్ తదితరులు కూర్చున్నారు.

**-బుల్లెట్ ట్రైన్ దీక్షకు పలువురీ సంఘీభావం.**

బుల్లెట్ ట్రైన్ పర్యటించే ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో గురువారం 28వ రోజు సూర్యాపేట పట్టణం హోటల్స్, టిఫిన్ సెంటర్ల అసోసి యేషన్ ఆధ్వర్యంలో పాల్గొనగా వారికి పూలమాలు వేసి ఆహ్వా నించారు. జాతీయ రహదారి సమాంతరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ అలాట్మెంట్ ను తారు మారు చేసే ప్రయత్నంలో ఉన్న వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగి ంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రామనాచారీ ధర్మార్జున్, చల్లమల్ల నరసింహ, శ్రీకాకోళ పు రాము, మట్టిపల్లి సైదులు, పేర్ల నాగయ్య, విజయ శ్రీ,వెలుగు వనిత, సట్టు నాగయ్య, యాల్కచర్ల శోభారాణి, రవి వాసు దేవరావు,తదితరులు ఉన్నారు. ఈ దీక్షలో పట్టణ హోటల్స్ మరియు టిఫిన్ సెంటర్ అసోసియేషన్ పానుగంటి శ్రీనివాస్ ప్రవీణ్, యాదగిరి, సాంబయ్య, మురళి, బ్లూ సీ జానీ, నరేశ్, రాము, సాయి, శ్రీనివాస్, తోట పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.




### సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్ర మండలి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

భానుపురి/సూర్యాపేట టౌన్



నాజీ నైజాం రజా కారు, దొరల దోపిడి వెట్టిచాకిరి నెగరగొట్టి,నెత్తి మూటలు నేలదింపి, బానిసన్ దొర బ్రతుకుల కెదురు నిల్చి పోరు సల్పి, దున్నే వానికే భూమిపై హక్కుందని తెల్పి "వీర తెలంగాణా విప్లవ సాయుధ రైతాంగ, గెరిల్లా పోరాటానికి ఊపిరూది, అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిన చిట్యాల ఐలమ్మ అమరత్వం ,మరువలేనిదని, ఆమెను ప్రజలు గుండెల్లో గుడి కట్టుకొని పూజిస్తూ-ఆమె ఆశయసాధనకు అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతారని గురువారం సూర్యాపేట పట్టణ జ్యోతి బాపూలే విగ్రహం వద్ద "సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్ర మండలి" ఆధ్వర్యంలో నిర్వహించిన, వీరనారీ చిట్యాల ఐలమ్మ 41 వ వర్ధంతి సందర్భంగా ప్రధాన కార్యదర్శి బయ్యా మల్లికార్జున్ పేర్కొన్నారు. ముందస్తుగా, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించి జోహార్లర్పించనైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నల్లపాటి అప్పారావ్, కార్యదర్శి,షేక్ సైదులు, కోశాధికారి సట్టు వెంకన్న, విద్యాసాగర్ షేక్ జహంగీర్, దాసరి వెంకన్న యాదవ్,జక్కుల రామచందర్ యాదవ్, మాచర్ల ప్రసాద్,దోరేపల్లి రవి గౌడ్,జానకి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా కక్కిరేణి శ్రీనివాస్ బయోడేటా సమర్పణ

భానుపురి/సూర్యాపేట టౌన్



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా తన అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సిఫార్సు చేయాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ తన బయోడేటాను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కి అందజేశారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది తో కలిసి వెళ్లి ఆయనకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, దండు మైసమ్మ దేవాలయ చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, కక్కిరేణి ప్రసాద్, కందాల అమృత రెడ్డి, చిలుముల సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు





భానుపురి/సూర్యాపేట

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం బాలెంల వద్ద గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిత్వ వికాస నిపుణుడు షేక్ అలీముద్దిన్ మాట్లాడారు. క్షణికా వేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని, జీవితంలో పోరాడి సాధించాలని యువతకు సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ అరుణ మాట్లాడారు. ఆత్మహత్యల నివార ణకు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినం దనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బొమ్మిడి అశోక్,ఇక్బాల్, ప్రవీణ్ కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పటేల్ రమేష్ రెడ్డి నీ కలిసిన కక్కిరేణి శ్రీనివాస్



భానుపురి/సూర్యాపేట"

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఏం.ఎల్.సి.గా తన అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సిఫార్సు చేయమని తన బయోడేటాను రాష్ట్ర కాంగ్రెస్ నాయకు లు,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి దారావత్ వెంకన్న నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు దండ అరవింద్ రెడ్డి,కక్కిరేణి ప్రసాద్, సైదులు,సోమేశ్, ధర్మా నాయక్ పాల్గొన్నారు.